



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 19-10-2023 సంపుటి : 06 సంచిక : 46 పేజీలు : 8 వెల : రూ 3-00

# డిసెంబర్ లోపు విశాఖకు మారుతాం



**డిసెంబర్ నుంచి విశాఖలోనే ఉంటా**
**ఇన్ఫోసిస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం జగన్**

అమరావతి,అక్టోబర్18 ): వైజాగ్ ఇక ఇంటర్నేషనల్ లెవల్‌లో ఐకాన్‌గా మారబోతుంది. ఆంధ్రప్ర దేశ్ పరిపాలన రాజధానిగా సరికొత్త హంగలును సంతరించుకుంటోంది సాగరతీరం. డిసెంబర్ నుంచి ఏపీ పరిపాలన ఇక విశాఖపట్నం నుంచే మొదలు కానుంది. ఈమేరకు వసతులు సిద్ధమవుతున్నాయి కూడా! అవును.. డిసెంబర్ లోగా విశాఖ కేంద్రంగా పరిపాలన సాగుతుందని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. విశాఖపట్నంకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయం తరలింపునకు కౌంట్ డౌన్ మొదలైంది. డిసెంబర్ లోగా విశాఖ కేంద్రంగా పరిపాలన సాగుతుందని స్పష్టత ఇచ్చారు సీఎం వైఎస్ జగన్. తాను కూడా విశాఖకు షిఫ్ట్ అవుతానన్నారు. సీఎంవో సహా సంబంధిత కార్యాలయాల ఏర్పాటుకు సంబంధించి త్రిసభ్య కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తుందన్నారు. డిసెంబర్ లోపు విశాఖకు మారుతామన్నారు. అక్టోబర్ నెలలోనే విశాఖకు షిఫ్ట్ అవ్వాలనుకున్నప్పటికీ.. డిసెంబర్ నుంచి విశాఖలోనే ఉంటానన్నారు జగన్. మధురవాడ ఐటీ హిల్స్‌లో ఇన్ఫోసిస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ కామెంట్స్ చేశారాయన. విశాఖ ఐటీ హబ్ మారుతున్నం దుకు సంతోషంగా వుందన్నారు. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నంలో పలు ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు రంగం సిద్ధమవుతుం ది. ఇందుకోసం వివిధ భవనాలను అధికారుల త్రిసభ్య కమిటీ పరిశీలించినట్లు తెలుస్తుంది. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం డిసెంబర్ నుంచి విశాఖ నుంచి ప్రభుత్వ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు సీఎం జగన్ సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా మునిసిపల్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో పాటు పరిపాలనశాఖ కార్యదర్శులతో కూడిన త్రిసభ్య కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ మిలీనియం టవర్స్‌తో పాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు భవనాలను పరిశీలించినట్టు సమాచారం. ప్రధానంగా మిలీనియం టవర్స్‌లో అందుబాటులో ఉన్న 2 లక్షల చదరపు అడుగుల భవనాలను అధికారుల త్రిసభ్య కమిటీ పరిశీలించినట్లు తెలుస్తోంది. ఇక్కడే ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్టు గుర్తించినట్లు సమాచారం. అలాగే గ్రే హౌండ్స్‌లో ఉన్న భవనాలనూ కమిటీ పరిశీలించింది. ఇక్కడ పోలీసుశాఖ ప్రధాన కార్యాలయం ఏర్పాటుకు అవకాశం ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. వీఎంఆర్‌డీఏ కు చెందిన వివిధ భవనాలను కూడా త్రిసభ్య కమిటీ స్వయంగా పరిశీలించింది. వీఎంఆర్‌డీకు చెందిన భవనాల్లో మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు వైద్యారోగ్యశాఖకు చెందిన ఉన్నతాధికారులు అరిలోవలోని విమ్స్ నుంచి విధులకు హాజరయ్యే అవకాశం ఉందని త్రిసభ్య కమిటీ ప్రాథమికంగా భావించినట్టు సమాచారం. ఇక ఇక్కడకు వచ్చే అధికారులకు అవసరమైన వసతి సౌకర్యాలను మాత్రం ఆయా శాఖలే చూసుకోవాలని కమిటీ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

## కృష్ణా జలాల పంపిణీ వివాదం..
### నవంబరు 15లోపు అభిప్రాయం చెప్పాలని ఏపీకి ఆదేశం

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదంపై బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ విచారణ ప్రారంభించింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలకు సంబంధించిన విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన ఆదేశాలు ఇవ్వాలని ఈనెల 6న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఉన్న కృష్ణా నదీ జలాల పంపకాలపై విచారణ అధికారాలను కేంద్రం నోటిఫై చేసింది.కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్‌పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సి ఉందని.. అందుకు అవకాశం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం ట్రైబ్యునల్‌ను కోరింది. అయితే, ఏపీ అభ్యర్థనను తెలంగాణ ప్రభుత్వం తోసిపుచ్చింది. నీటి పంపకాలపై వెంటనే విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్‌ను తెలంగాణ కోరింది. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ట్రైబ్యునల్ వాయిదా వేసింది. నవంబర్ 15వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌పై అభిప్రాయం చెప్పాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. నవంబర్ 22, 23వ తేదీల్లో ట్రైబ్యునల్ విచారణను చేపట్టనుంది.

# రాష్ట్రంలో వచ్చేనె 15 నుంచి కులగణన

**139 వర్గాల్లో అత్యతంత వెనకబడిన వారి గుర్తింపు**
**వారికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే లక్ష్యం**
**కులగణన కోసం ఇప్పటికే అసెంబ్లీ తీర్మానం**
**సంక్షేమశాఖ అధికారులో కమిటీ ఏర్పాటు**
**సంక్షేమశాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ వెల్లడి**



అమరావతి,అక్టోబర్18( : రాష్ట్రంలోని సమగ్ర కులగణనకు వచ్చేనెల 15న శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, సమాచార పౌరసంబంధాలు, సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. వెనుక బడిన తరగతి వర్గాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల్లో అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి, వారిని ఉన్నత స్థాయికి తీసుకురావాలనే లక్ష్యంతోనే ఈ సమగ్ర కులగణనను చేపట్టడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. 139 వర్గాలుగా ఉన్న బీసీల కులగణన జరగాల్సి ఉందని, జనగణన ప్రక్రియలో కులగణన చేయాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని, అది ప్రస్తుతం జరిగే అవకాశం లేదని స్పష్టమవుతోందని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ ఏపీలో రాష్ట్ర ప్రభుత్వమే బీసీల కులగణన చేయాలని నిర్ణయించామని, దీనిపై సంక్షేమ శాఖల ఉన్నత అధికారులతో ఒక కమిటీ నియమించామని చెప్పారు. సంఖ్యా పరంగా ఎంత మంది ఉన్నారని ఆయా బీసీ వర్గాల వారు తెలుసుకోవడం అవశ్యకమని, దీనికి కులగణన ఒక్కటే మార్గమని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అన్నారు. బీసీల కులగణనలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల సేవలను వినియోగించు కుంటామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల సంఘాల నేతలతో విజయవాడ, విశాఖ, తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలులలో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ కులగణన ఎన్నికల కోసం కాదని, మిగిలిపోయిన బీసీ వర్గాలకు ప్రత్యేక పథకాలు అవసరమని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ పేర్కొన్నారు. కులగణను పరిగణలోకి తీసుకోక పోవడం వల్ల 1931 జరిగిన కులగణననే చివరి కులగణన అని ఆయన తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తదుపరి 1951 నుండి ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన మాత్రమే నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ జనగణనలో ఎస్సీ, ఎస్టీ జనాభాను తప్ప మిగిలిన అన్ని కులాలను గంపగుత్తగా లెక్కించడం జరుగుచున్నదన్నారు. ఫలితంగా బి.సి. వర్గానికి చెందిన పలు కులాల ప్రజలు ఎంతగానో నష్టపోవడం జరుగుచున్నదన్నారు. బి.సి. వర్గంలో ఎన్నో వెనుక బడి కులాలు ఉన్నాయని, ఆ కులాల్లో అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి వారి అభ్యున్నతికి అనుగుణంగా ప్రభుత్వ పథకాలను రూపొందించి అమలు పర్చాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కులగణన జరిపించాలనే డిమాండు ఎప్పటి నుండో ఉందని, రాష్ట్రంలో బి.సి. వర్గాలకు చెందిన పలువురు నాయకులు, ప్రజలు ఎన్నో విజ్ఞాపనలు, వినతులు ప్రభుత్వానికి అందజేయ డం జరిగిందన్నారు. గత ప్రభు త్వాలు ఈ డిమాండును ఏమాత్రము పట్టించుకోకుండా బి.సి.వర్గాలను నిర్లక్ష్యం చేయడం జరిగింద న్నారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బి.సి. వర్గాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వడ మే కాకుండా పది మంది బి.సి.లకు మంత్రుల పదవుల ను కూడా కట్టబె ట్టడం జరిగింద న్నారు. రాష్ట్రంలో 139 బి.సి.కులా లను గుర్తించి కులాల వారీగా కార్పొరేష న్లను కూడా ఏర్పాటు చేయడమే కాకుండా నవరత్నాల పథకాలను పెద్ద ఎత్తున ఆయాకు లాల వారికి అందజేయడం జరుగు చున్న దన్నారు. అదే విధంగా బి.సి. ల్లో అత్యంత వెనుకబడిన కులాలను గుర్తించి వారి అభ్యున్నతికి అనుగుణ ంగా పథకాలను రూపొందించి అమలు పర్చాలనే లక్ష్యంతో ఈ ఏడాది ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్రంలో కులగణన చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు.

## చంద్రబాబు, రామోజీ అసలు బండారం బట్టబయలు: సజ్జల



అమరావతి: చంద్రబాబు అరెస్ట్ విషయంలో టీడీపీ తీరు వింతంగా ఉందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, టీడీపీకి అధికారం ఇస్తే ఆ పార్టీ అధినేతే అవినీతికి పాల్పడ్డారని దుయ్యబట్టారు." చంద్రబాబు తప్పు చేసినట్టు ఆధారాలు స్పష్టంగా ఉన్నాయి. చంద్రబాబు పట్ల ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తిస్తున్నట్లు డ్రామాలు ఆడుతున్నారు. మార్గదర్శి షేర్ హోల్డర్‌ను బెదిరించి రామోజీ షేర్లు బదిలీ చేయించుకున్నారు. రామోజీ బెదిరింపుల పర్వం ఆధారాలతో సహా వెలుగులోకి వచ్చింది. చంద్రబాబు, రామోజీ తప్పు చేసి ప్రజల మద్దతు కోరుతున్నారు" అంటూ సజ్జల ధ్వజమెత్తారు."పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడిచింది చంద్రబాబు. మార్గదర్శి షేర్ హోల్డర్ జీజేరెడ్డి కుటుంబాన్ని బెదిరించి షేర్లు బదిలీ చేయించుకుంది రామోజీ. చంద్రబాబు, రామోజీ ఎంత నీచమైన మనుషులో నిరూపిత మైంది. రామోజీ ఎదుగుదలకు కారణమైన జీజేరెడ్డి కుటుంబాన్ని గౌరవంగా చూసుకోవాలి. జీజేరెడ్డి కుటుంబ సభ్యులను బెదిరించి బలవంతంగా షేర్లు లాక్కున్నారు" అని సజ్జల రామకృష్ణారెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం అయిన రెండు నెలలకే చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారు. కోర్టుల తీర్పులు ఎలా ఉన్నా వీళ్ల నిజస్వరూపం ప్రజలకు అర్థమవుతోందని సజ్జల అన్నారు.

# నాడు నేడు క్రింద చేపట్టిన పనులకు ఎక్స్పెండిచర్ బుక్ చేయండి

### జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 18 :-రెండవ విడత మన బడి నాడు నేడు పథకం కింద పనులు చేపట్టి ఖర్చు చేయని మొత్తాలకు ఎక్స్పెండిచర్ బుక్ చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత ఇంజినీర్లు, ఎంఈఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నాడు నేడు పనుల ఎక్స్పెండిచర్ బుకింగ్, గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఈవో సుధాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రెండవ విడత నాడు నేడు కింద పనులు చేపట్టి 62 ప్రభుత్వ పాఠశాలల్లో ఖర్చు చేయని మొత్తాలకు ఎక్స్పెండిచర్ బుక్ చేయాలని ఎంఈఓ, సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. ప్రతి మండలంలో ఖచ్చితంగా 4 పాఠశాలల్లో అన్ని పనులు పూర్తిస్థాయిలో పూర్తి చేసి ఈ నెలాఖరు లోపు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పనుల ప్రగతిపై ప్రతి రోజు డిఈ, ఎఈలు పర్యవేక్షించి నివేదికలు ఇవ్వాలన్నారు. నిధులకు కొరత లేదని పనులు నాణ్యతతో చేపట్టి... పూర్తయిన పనులకు ఎప్పటికప్పుడు ఎక్స్పెండిచర్ బుక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్లాబ్ పెండింగ్ ఉన్న 99 అంగన్వాడీ కేంద్రాలలో ఈ నెలాఖరులోపు స్లాబ్ పడేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.బడి ఈడు పిల్లల గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే నమోదుకు సంబంధించి పెండింగ్లో ఉన్న బ్లాక్ టిక్ లను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ రామ్మోహన్, డిఈ, ఎఈలు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల యందు గృహప్రవేశాలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 18:- నిరుపేదలందరికీ ఇళ్లు పథకం కింద ఆళ్లగడ్డ పట్టణంలో 1392 టిడ్కో గృహాలను పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న నంద్యాల జిల్లా ఇన్చార్జ్ మంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ బాషా, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సమూన్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ డా. కె. రామలింగారెడ్డి, విజయ డైరీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రాఘవరెడ్డి, ఐడీసీ ఛైర్మన్ కర్రా గిరిజ, టిడ్కో సీఈ క్రిష్ణారెడ్డి, ఎస్ ఈ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

గురువారం 19-10-2023

## ఐదు రాష్ట్రాల ఎన్నికలు కాంగ్రెస్,బిజెపిలకు పరీక్ష !

అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు అటు కాంగ్రెస్, ఇటు బిజెపికి కూడా ప్రతిష్టాత్మకం కానున్నాయి. ఈ రెండు పార్టీల భవిష్యత్‌కు ఈ ఎన్నికలు ఓ లిట్మస్ టెస్ట్ లాంటివి. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల్లో మంచి మార్కులు కొట్టేసి అధికారంలోకి రావడానికి ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు దోహదపడతాయ నడంలో సందేహం లేదు. మోడీ తొమ్మిదిన్నరేళ్ల పాలనకు..గతంలో కాంగ్రెస్ పదేళ్ల పాలనకు బేరీజు వేసుకునే విధంగా ఇవి ఉండబోతున్నాయి. అయితే ప్రధానంగా ఇప్పుడున్న మోడీ ప్రభుత్వ పనితీరునే ప్రజలు అంచనా వేస్తారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలక పార్టీల పాలనా తీరును కూడా ప్రజలు గమనిస్తున్నారు. రాజస్థాన్‌లో అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చెలరేగుతున్నాయి. అక్కడ కాంగ్రెస్‌కు గడ్డు పరిస్థితులు తప్పవన్న సంకేతాలు అప్పుడే మొదలయ్యాయి. ఇక మధ్యప్రదేశ్‌లోనూ బిజెపికి పెద్దగా మార్కులు పడడం లేదు. ఛత్తీస్‌ఘడ్‌లో అటుఇటుగా పరిస్థితి ఉంది. తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలన, నియంతృత్వ పోకడలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. పదేళ్లుగా అధికారంలో ఉండడం కూడా కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ తీరు అంతకన్నా దరిద్రంగా ఉంటుందన్న భావనా ఉంది. ఈ క్రమంలో అటు ప్రాంతీయ పార్టీలకు, ఇటు జాతీయ పార్టీలకు కూడా ఈ ఎన్నికలు విషమ పరీక్షగానే చూడాలి. నవంబరు ఏడున మొదలై డిసెంబరు 3న ఫలితాల ప్రకటనతో ముగిసే ఈ ఎన్నికల ద్వారా ఎవరి భవిష్యత్ ఏంటన్నది తేలనుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సరళి ఎలా ఉండబోతుందో అన్న సంకేతాలను ఇవ్వనుంది. దీనికోసం దేశమంతా ఇప్పటినుంచే ఎదురుచూస్తున్నది. ఎప్రిల్ లేదా మేలో పార్లమెంటు ఎన్నికలు కూడా జరగాల్సి ఉన్నాయి. శాసనసభల, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఒకే విధంగా వుండక పోయినా ఓటర్ల సరళి, పార్టీల పోకడలు అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి. ఈ అయిదు రాష్ట్రాల్లో కీలకమైన మూడు హిందీ రాష్ట్రాలతో పాటు దక్షిణాదిన తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి ఏంటన్నది కూడా తెలియనుంది. కాంగ్రెస్ బిజెపిలు మూడుచోట్ల , బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒక చోట తలపడుతున్నాయి గనక దేశంలో కూడా ఈ ఫలితాలపై ఆసక్తి ఉంటుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రెండు చోట్ల బిజెపి, కాంగ్రెస్ లు అధికరాంలో ఉన్నాయి. మోడీ సర్కారు ఏకపక్ష పోకడలపై పరధానంగా ప్రచారం చేస్తున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ అధికారం కోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. గతంలో ఈ మూడు రాష్ట్రాల్లో మూడూ కాంగ్రెసే గెలిచింది. ఒక్క మధ్యప్రదేశ్‌లో మాత్రం ఫిరాయింపులతో బిజెపి గద్దెనెక్కింది. రాజస్థాన్ లో అశోక్ గెహ్లాట్ ,ఛత్తీస్‌గఢ్‌లో భూపేష్ బాఘెల్ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా కొనసాగుతు న్నారు. తెలంగాణ ఎన్నికల్లో తమదే విజయం అని డాంబికాలు పలికినా,చాలా హడావుడి చేసిన బిజెపికి మునుగోడు దెబ్బ కొట్టింది. అయితే మారిన సమీకరణల్లో బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ తర్వాత కాలంలో బిజెపితో లోపాయకారిగా ఒప్పందం చేసుకున్నారన్న ప్రచారం సాగింది. కవిత లిక్కర్ కేసు నీరుగార్చడం, బండి సంజయ్‌ను తొలగించడం వంటివి ఈ వాదనకు బలం చేకూర్చాయి. విపక్షాల కూటమి ఇండియా కూడా కెసిఆర్‌ను దూరం పెట్టడం అనుమానాలకు బలం చేకూర్చింది. కవితపై ఢిల్లీ లిక్కర్ కేసులో నవంబర్ వరకూ ఊరట లభించింది. ఇప్పటికీ కెటిఆర్, హరీశ్‌రావు వంటివారు బిజెపిపై నిప్పులు కక్కుతున్నా అవన్నీ పైకి కనిపించేవేనని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మోడీ నిజామాబాద్ సభలో కెసిఆర్ ఒక దశలో ఎన్‌డిఎలోకి వస్తానని అనుమతి కోరితే తాను తిరస్కరించానని చెప్పారు. దాన్ని ఖండిస్తూ వారి నాయకుడు ఎంపి లక్ష్మణ్ తమ దగ్గరకు వచ్చినట్టు కెటిఆర్ చెప్పారు. మొత్తానికి తెరవెనక రాజకీయాలు చాలా నడిచినట్టు మాత్రం ప్రజల్లో బలమైన అనుమానాలు ఉన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారం రాకుండా చూడడం కోసం బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటయ్యాన్న ప్రచారం కూడా అంతే బలంగా ఉంది. వామపక్షాలతో సీట్ల సర్దుబాటు చర్చల సంకేతాలు పంపిన కెసిఆర్ ఏకపక్షంగా అభ్యర్థుల జాబితా ప్రకటించి అది ముగిసిపోయిందని చెప్పడంద్వారా విమర్శలకు బలం చేకూర్చారు. తెలంగాణలో రాజకీయ ఆర్థిక సమస్యలు చాలా వున్నాయి. ప్రధానంగా కెసిఆర్ నియంతృత్వ పోకడలు కూడా కాంగ్రెస్ పార్టీకి కలసి వచ్చే అంశం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసమర్థత, నిరుద్యోగులతో చెలగాటం వంటివి కూడా ప్రజల్లో బాగా చర్చగా మారాయి. ఇకపోతే ఎపి తెలంగాణల విభజన సమస్యలను పరిష్కరించక పోగా జటిలం చేసి ప్రయోజనం పొందాలనుకోడం బిజెపి రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. సంక్షేమ పథకాలు ,తెలంగాణ సెంటిమెంట్ గట్టెక్కిస్తుందని బిఆర్ఎస్ భావిస్తుండగా కర్ణాటక తరహాలో ఇక్కడా గెలుస్తామని కాంగ్రెసు నమ్మకంగా వుంది. సర్వేలు ఏం చెప్పినా తెలంగాణ ఎన్నికల పోరాటం తీవ్రంగానే వుంటుందని తాజా ప్రచారాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. మొత్తంగా ఆయా రాష్ట్రాల్లో ఏ పార్టీ ఎంతగా ప్రజల ఆదరణ పొందు తున్నది ముఖ్యం. మధ్యప్రదేశ్‌లో అధికారం నిలబెట్టుకోవడంతో పాటు,రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లలో పాగా వేయడం బిజెపికి అవసరం. అలాగే తెలంగాణలో కనీసం ఓ ఐదారు సీట్లయినా సాధించగలగాలి. కాంగ్రెస్ పార్టీకి కూడా రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో అధికారం నిలుపుకోవాల్సి ఉంది. మధ్యప్రదేశ్‌లో పోయిన పరువు దక్కించుకోవాల్సి ఉంది. ఇక తెలంగాణలో కూడా కర్నాటక తరహాలో అధికారం చేపట్టగలగాలి. అప్పుడే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి పోరాడే శక్తి వస్తుంది. లేకుంటే కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాన్ని మోడీ మరింత బలంగా ముందుకు తీసుకెళతారు.

## అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించకపోతే.. మున్సిపల్ ఆఫీసును ముట్టడిస్తాం:- భూమా



మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

ఆళ్ళగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18 విభారె న్యూస్:- భూమా కిషోర్ రెడ్డి హెచ్చరిక నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని పాత బస్టాండ్ కూడలిలో ఒక వ్యక్తి అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మాణం చేపట్టడం పట్ల బిజెపి ఇన్చార్జి భూమా కిషోర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆయన వివాదాస్పద ప్రాంతాన్ని తమ అనుచరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఇక్కడ ఆటో స్టాండ్ ఉండేదన్నారు. ఎమ్మెల్యే గంగుల అండదండలతో ఇక్కడ అక్రమంగా షెడ్డును నిర్మించడం పట్ల కిషోర్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ఎమ్మెల్యే సొంత జాగీరా అంటూ ప్రశ్నించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పై కూడా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పబ్లిక్ ప్లేసులలో ఇలాంటి అక్రమ కట్టడాలు ఎలా చేపడుతారంటూ ఆయన ప్రశ్నించారు. ఈ షెడ్డు ను వెంటనే తొలగించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఈ విషయాన్ని ఈరోజు ఆళ్లగడ్డ పర్యటనకు వస్తున్న రాష్ట్ర మంత్రులు కలెక్టర్ దృష్టికి కూడా తీసుకొని వెళ్తామని కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. రేపటిలోగా వివాదాస్పద షెడ్డు ను తొలగించని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బిజెపి ఇన్చార్జి భూమా కిషోర్ రెడ్డి తెలియజేశారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

### విజేతలకు బహుమతులు పంపిణీ




విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 18 విభారె న్యూస్ :- పట్టణంలోని వైపిపిఎం జూనియర్ కళాశాల ఆవరణంలో గత మూడు రోజులుగా రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు జరుగుతున్నాయి. చివరి రోజైనా బుధవారం సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ముఖ్య అతిథులు బహుమతి ప్రధానం చేశారు. ముఖ్య అతిథులు నంద్యాల జిల్లా యోగాసనాల అసోసియేషన్ చైర్మన్ ఆవుల విజయభాస్కర్ రెడ్డి, అనంత విద్యా సంస్థల అధినేత అనంత రామసుబ్బారెడ్డి, వైపిపీఎం ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాఘవయ్య, వైపిపీఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామసుబ్బన్న, స్వామి వివేకానంద విశ్వ మానవ సేవా సమితి అధ్యక్షులు శివప్రసాద్, జాయింట్ సెక్రెటరీ సి వెంకటేశ్వర్లు, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ సి నాగేంద్ర, కర్నూల్ ఉమ్మడి జిల్లాల సాఫ్ట్ బాల్ సెక్రెటరీ విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, డి ఎస్ డి వో రాజులు పాల్గొని విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పురుషుల విభాగం లో మొదటి బహుమతి గుంటూరు జిల్లా, రెండవ బహుమతి కర్నూల్, మూడో బహుమతి విజయనగరం జిల్లా వారు సాధించారు. బాలికలు విభాగంలో మొదటి బహుమతి విజయనగరం, రెండవ బహుమతి అనంతపురం, మూడో బహుమతి కడప జిల్లా వారు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో నరసింహా, దేవేంద్ర, బాబు , ప్రతాప్ , ఓబన్న, నాగేంద్ర, ప్రతాపుడు , దస్తగిరి, చెన్నయ్య ,సుబ్బరాయుడు, ప్రసాద్ రెడ్డి ,కుబేర్ నాయుడు, ఇస్మాయల్ పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో నూతనంగా ప్రారంభమైన వాసన్ ఐ కేర్




కూకట్ పల్లి (విజయ తెలంగాణ న్యూస్): దేశంలోని ప్రముఖ కంటి ఆసుపత్రి చైన్ వాసన్ ఐ కేర్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో బుధవారం నాడు ప్రారంభించబడింది. వాసన్ - ఏ ఎస్ జి గ్రూప్ ఆఫ్ ఐ హాస్పిటల్ భారతదేశంలోని 83 నగరాల్లో 160 పైగా శాఖలతో దేశంలోని ప్రముఖ కంటి సూపర్ స్పెషాలిటీ చైన్.రెండు దశాబ్దాలకు పైగా వాసన్ ఐ కేర్ ఎల్లప్పుడూ రోగుల అవసరాలను మొదట నొక్కి చెప్పడం ద్వారా భారతదేశ ప్రజలకు నాణ్యమైన కంటి సంరక్షణను అందిస్తోంది. వాసన్ ఐ కేర్ ఆసుపత్రిని స్థాపించడం యొక్క ప్రధాన లక్ష్యం ఆర్థిక, సామాజిక మరియు విజ్ఞాన అసమానతలను అధిగమించి ప్రపంచంలోని అత్యుత్తమ నేత్ర సౌకర్యాలు, నివారణలను ప్రతి ఒక్కరికీ అందించడం అని, మధుమేహం ఉన్నవారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడునని వైద్యులు మీడియా సమావేశంలో తెలిపారు. కంటికి సంబంధించిన సంక్లిష్టమైన, నయం చేయలేని అన్ని వ్యాధులను ఈ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రిలో వైద్యులు గుర్తించి చికిత్స చేస్తారు. కంటికి సంబంధించిన అన్ని వ్యాధులను ఒకే గొడుకు కింద గుర్తించి చికిత్స అందించన ున్నారు. కంటిశుక్లం, లాసిక్, రెటినోపతి, ఆక్యులో ప్లాస్టీ, కార్నియా, సువాసన (బాధాకంమైన కన్ను), పీడియాట్రిక్ ఆప్తాల్మాలజీ, న్యూరో-ఆప్తాల్మాలజీ మరియు ఇతర సేవలు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి.ఆసుపత్రి వారంలో 24ő7 పని చేస్తుందని మరియు 24 గంటలపాటు అత్యవసర కంటి చికిత్సను కూడా అందజేస్తుందని, వాసన్ ఐ కేర్‌లో ఏడుగురు అనుభవజ్ఞులైన వైద్యులతో కూడిన బలమైన బృందం ఉన్నదని తెలిపారు.

## ఆరోపణలపై లేఖ ద్వారా వివరణ ఇచ్చిన నెవిల్లె రారు సింగమ్

షాంఘై, అక్టోబర్ 18( న్యూస్‌క్లిక్‌పై దాడి కేసులో నిందితుడుగా ఢిల్లీ పోలీసులు చేర్చిన అమెరికా కోటీశ్వరుడు నెవిల్లె రారు సింగమ్ తనపై ఎఫ్ఐఆర్‌లో చేసిన ఆరోపణలను తోసిపుచ్చు తూ నాలుగు పేజీల లేఖను విడుదల చేశారు. పోలీసులు చేసిన ప్రతి ఆరోపణను ఖండిస్తూ ఆయన వివరణ ఇచ్చారు. న్యూయార్క్ టైమ్స్‌లో వచ్చిన వ్యాసం తప్పుదారి పట్టించేదని, పరోక్ష దాడికి ఉద్దేశించిందని ఆయన ఆ లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను షాంఘైలో నివసిస్తున్నానని, తాను పుట్టినప్పటి నుండి కేవలం అమెరికన్ జాతీయుడిగా మాత్రమే వున్నానని పేర్కొన్నారు.న్యూయార్క్ టైమ్స్‌లో వ్యాసం ప్రచురితమైన 12 రోజుల తర్వాత, ఢిల్లీ పోలీసులు రహస్యంగా ఎఫ్ఐఆర్‌ను రూపొందించారని ఆ లేఖ పేర్కొంది. అప్రతిష్టపాలు చేసే ఆరోపణలు, అభియోగాలు, తప్పుడు అంశాలతో నిండిన ఆ ఎఫ్ఐఆర్‌తో దాదాపు వందమంది జర్నలిస్టులను ఇంటరాగేట్ చేశారు. డజన్ల సంఖ్యలో అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఆ అరెస్టుల ప్రహసనం పూర్తయిన తర్వాత, ఎఫ్ఐఆర్‌ను వెల్లడించారు. అందులో తనతో పాటూ చాలామందికి పరువు నష్టం కలిగించేలా ఆరోపణలు చేశారని ఆ లేఖలో నెవిల్లె రారు పేర్కొన్నారు. భారత్‌తో తనకు గల సన్నిహిత సంబంధాలను ఆయన ఆ లేఖలో వివరించారు. 2000 దశకం ప్రారంభంలో భారత్‌లో తన ఐటి కంపెనీ థాట్ వర్క్స్ కార్యాలయాలను ప్రారంభించానని చెప్పారు. అనేకమంది భారతీయ సహచరులతో కలిసి పనిచేశానని గుర్తు చేసుకున్నారు.

## ఆర్డీఎస్ నిధులు కేటాయించాలి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి




పెద్దకడబూరు అక్టోబరు18 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం ఈ విషయం ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు అక్టోబర్ 19 తేది న ఎమ్మిగనూరు లో పర్యటిస్తున్నాడు.పర్యటన సందర్భంగా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆర్డీఎస్ కాలువ పూర్తి చేయాలని కోరుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సిపిఐ పెద్దకడబూరు మండల సమితి పేరుతో జగన్మోహన్ రెడ్డి ఉత్తుత పర్యటనలు మానుకొని రైతులు ప్రజలకు మంచి కోరి హార్డీఎస్ కుడి కాలువ ను కర్నూలు జిల్లా కరువు జిల్లాగా ప్రకటన చేయాలని సిపిఐ పార్టీ గా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎఐకెయస్ తాలూకా అధ్యక్షులు ఆంజనేయ జాఫర్ పటేల్ చంద్ర తిక్కన డోల హనుమంతు రెక్కల గిడ్డయ్య వీరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి



పెద్దకడబూరు అక్టోబరు 18 విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం పరిషత్ కార్యాలయం నందు నేడు జరగబోయే ముఖ్యమంత్రి సభకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలను బస్సుల ద్వారా ఎమ్మిగనూరు వెళ్ళుటకు తగిన ఏర్పాట్లు సమకూర్చుట గురించి ఈ సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో మండల కన్వీనర్ శ్రీ రామ్మోహన్ రెడ్డి గారు, ఎంపీడీవో,విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శులు,శ్రీ డి రఘురాం మాజీ ఎంపీపీ,జాముకయ్య మరియు వైస్సార్సీపీ నాయకులు రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు

## భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న...సుబ్బారెడ్డి



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- అక్టోబర్ 18 పట్టణంలో, 2వ వార్డు నందు "బాబుతో నేను రచ్చబండ", "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ హాజరయ్యారు. యూనిట్ ఇంచార్జ 031: పెనుకొండ ధనుంజయవార్డు నాయకులు: పట్టణ బిసి సెల్ కమిటీ నాయకులు చికెన్ రాజు, పోటోస్టడియో శ్రీను, వేంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, అడ్వకేట్ హారుణ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫెడరల్ బ్యాంకు 30వ బ్రాంచి బంజారాహిల్స్‌లో ప్రారంభం

ఈ రోజు రోడ్ నం.3, బంజారాహిల్స్‌లో ఫెడరల్ బ్యాంకు వారు తమ రీజియన్‌లో 30వ బ్రాంచిని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డా॥ కృష్ణ ప్రసాద్ రావు, అంకుర హాస్పిటల్స్ అధినేత హాజరు అయ్యారు. వారు బ్రాంచిని ప్రారంభిస్తూ ఫెడరల్ బ్యాంకు సేవలని వినియోగించుకోవాలని చెప్పారు.అతిథులుగా శ్రీ సత్యనారాయణ భరతం - బొండారు ఇంజనీరింగ్ డైరెక్టర్, శ్రీ సంజీవ్ కుమార్ కొరిటాల - సిఎఫ్ఓ హర్ష ఆటో గ్రూపు హాజరయ్యారు.సత్యనారాయణ గారు ఏటీఎంని ప్రారంభించి మాట్లాడుతూ నాణ్యమైన సేవలను ఫెడరల్ బ్యాంక్ అందిస్తుందని వీటిని వినియోగదారులు సద్వినియోగించుకోవాలని తెలిపారు.శ్రీ సంజీవ్ కుమార్ కొరిటాల సురక్షిత డిపాజిట్ లాకర్‌ను ప్రారంభించి మాట్లాడుతూ ఫెడరల్ బ్యాంక్ హోమ్ లోన్స్ మరియు ఇతర లోను సదుపాయాలు, లాకర్ సదుపాయాలు అందిస్తుందని, దానిని వినియోగించుకోవాలని తెలిపారు.

# మరోసారి బాలినేనికి కోపం



ఒంగోలు, అక్టోబరు 18, మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డికి మరోసారి కోపమొచ్చింది. తన గన్ మెన్లను ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి బాలినేని లేఖ రాశారు. కొంతకాలంగా ఒంగోలు పోలీసుల వ్యవహారశైలిపై బాలినేని అసంతృప్తితో రగిలిపోతున్నారు. ప్రకాశం జిల్లాలో నకిలీ భూ దస్తావేజుల కేసులో తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. పోలీసుల తీరుకు నిరసనగా గన్‌మెన్‌లను ప్రభుత్వానికి తక్షణమే సరెండర్ చేస్తున్నట్లు ప్రకటించారు. నకిలీ భూపత్రాల కేసులో ఇప్పటి వరకు 10 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎంతటి వారినైనా వదిలిపెట్టవద్దని మూడు రోజుల క్రితం కలెక్టర్ సమక్షంలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఎస్పీని కోరారు. ఈ కేసులో తన పక్కనున్న వారినైనా ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టవద్దని సూచించారు. పోలీసులు అనధికారికంగా కొన్ని పేర్లు చెబుతున్నారని బాలినేని మండిపడ్డారు. అసలు దోషుల తెలిసినా కూడా పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న బాలినేని, తన రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ చూడలేదని మండిపడ్డారు. నకిలీ భూ దస్తావేజుల కేసులో ఉన్న ఎంతటి వారినైనా అరెస్టు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కేసులో అధికార పార్టీ నేతలు ఉన్నా వదిలిపెట్టవద్దని, అరెస్ట్ చేసి తీరాల్సిందేనన్నారు. నాలుగేళ్ల నుంచే ఇలాంటి విచిత్ర పరిస్థితులు చూస్తున్నానన్న బాలినేని, పోలీసులు తన సూచనలను పెడచెవిన పెడుతున్నారని లేఖలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ భూ దస్తావేజుల కేసులో పోలీసులు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లే తక్షణం, తన గన్‌మెన్‌లను సరెండర్ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతే మన పరిస్థితి ఏంటని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులు, సమన్వయకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, ముఖ్యనాయకులు సమక్షంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తే మన పరిస్థితి ఏమిటి ? భవిష్యత్తు ఎలా ఉంటుందో ఓసారి ఆలోచించుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే వైసీపీ నాయకుల తాట తీస్తామంటూ జనసేన, టీడీపీ నాయకులు హెచ్చరికలు జారీ చేస్తున్నారని గుర్తు చేశారు. టీడీపీ నిజంగానే అధికారంలోకి వస్తే మన పరిస్థితి ఎలా ఉంటుందో పార్టీ శ్రేణులు ఆలోచించుకోవాలని సూచించారు. ఈ ఏడాది ఏప్రిల్ లో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి రీజనల్ కోఆర్డినేటర్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. వైసీపీ అధిష్టానంపై అసంతృప్తితోనే ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటూ కీలక నిర్ణయం తీసుకున్నారు. జగన్ కేబినెట్‌లో మంత్రిగా పని చేసిన బాలినేని శ్రీనివాస్ రెడ్డికి, సీఎం జగన్ చేపట్టిన మంత్రి వర్గ విస్తరణలో రెండవ సారి మంత్రిగా అవకాశం దక్కలేదు. దీంతో అప్పటి నుంచి బాలినేని వైసీపీ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒకానొక సమయంలో బాలినేని శ్రీనివాస్ రెడ్డి వైసీపీకి రాజీనామా చేస్తారంటూ కూడా వార్తలు చక్కర్లు కొట్టాయి.

# నెలలు...ఇక నిధుల వరద

గుంటూరు, అక్టోబరు 18, ఇప్పుడు అన్ని రాష్ట్రాల్లోనూ ఎన్నికలు సంక్షేమం చుట్టూ తిరుగుతున్నాయి. సంక్షేమమే అధికారంలోకి తీసుకొస్తాయని అన్ని పార్టీలు నమ్ముతున్నాయి. తాజాగా తెలంగాణలోనూ బీఆర్ఎస్ సంక్షేమమే లక్ష్యంగా మూనిఫెస్టో ప్రకటించింది. ఆ సమయంలోనూ సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమాన్ని కేసీఆర్ ప్రస్తావించారు. ఏపీలో జగన్ 2019లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 2024లో తిరిగి గెలవటానికి ఇదే తన గెలుపు మంత్రగా ఫిక్స్ అయ్యారు. సీఎం జగన్ ఎన్నికల వ్యూహాలు: ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇప్పటికే ఎన్నికల కార్యాచరణ ఫిక్స్ చేసిన జగన్ పాలనా పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటు న్నారు. తాను నమ్ముకున్న సంక్షేమ ఓట్ బ్యాంక్ ను పెంచుకొనే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు రూ 2.35 లక్షల కోట్ల మేర సంక్షేమం పేదలకు అందించారు. దీంతో, జగన్ కు కౌంటర్ గా చంద్రబాబు పార్టీ మహానాడు వేదికగా సంక్షేమ మేనిఫెస్టో ప్రకటించారు. 2014-19 కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవటంతో జగన్ తన పాదయాత్ర సమయంలో చంద్రబాబు విశ్వసనీయతను దెబ్బ తీయటంలో సక్సెస్ అయ్యారు. తాను చెప్పిన మాట నిలబెట్టుకుంటూ 2019లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పథకాలను ఎన్ని సమస్యలు వచ్చినా అమలు చేస్తున్నారు. సంక్షేమ ఓట్ బ్యాంక్ లక్ష్యంగా: ఇక, వచ్చే ఎన్నికల్లో తన సంక్షేమమే తనను గెలిపిస్తుందనే ధీమాతో ఉన్నారు. ఇటు పార్టీ నేతలకు ఎన్నికల రోడ్ మ్యాప్ ఫిక్స్ చేస్తూనే.. ప్రతీ ఇంటికి వెళ్లి జగన్ ఏపీకి ఎందుకు అవసరమో వివరించేలా కొత్త కార్యక్రమం ప్రారంభిస్తున్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రతీ ఒక్కరి ఆరోగ్యం పైన ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తుందనే సంకేతాల ద్వారా వారికి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇక, ప్రతీ సంక్షేమ పథకం మహిళల పేరుతో అమలు చేయటం ద్వారా మహిళా ఓట్ బ్యాంక్ తన వైపు ఉండేలా జాగ్రత్త పడ్డారు. వచ్చే ఎన్నిలకు సరిగ్గా మూడు నెలల ముందు నుంచి పథకాల ద్వారా మహిళలకు నిధుల వరద అమలు చేయనున్నారు. వచ్చే జనవరి నుంచి పెన్షన్ రూ 3000కి పెంచనున్నారు. జనవరి 10 నుంచి వైఎస్సార్ చేయూత ప్రారంభం కానుంది. మరో అయిదు వేల కోట్ల మేర ఇవ్వటం ద్వారా ఈ పథకం ద్వారా రూ 19 వేల కోట్లు మహిళల ఖాతాల్లో జమ కానున్నాయి, ఏంరా బచ్చా ఫ్రీగా తిరుగుతున్నామని చులకనా ?, ఆర్ టీసీ కండక్టర్ ను లేడీస్ ఏం చేశారంటే? జనవరి నుంచి నిధుల విడుదల: జనవరి 20-30 వరకు వైఎస్సార్ ఆసరా చివరి విడత నిధులను విడుదల చేయనున్నారు. నాలుగు విడతల్లో పొదుపు సంఘాల రుణాల 19,178 కోట్లు మూడు దఫాలు ఇచ్చారు. చివరి విడతా మరో 6,500 కోట్లు ఇవ్వనున్నారు. దీని ద్వారా మొత్తంగా 26 వేల కోట్లు అందించినట్లవుతుంది. సున్నా వడ్డీ ద్వారా మరో అయిదు వేళ కోట్లు ఇవ్వటం జరిగింది. పొదుపు సంఘాల మహిళలకు రూ 31 వేల కోట్లు అందించామని ప్రభుత్వం చెబుతోంది. ఫిబ్రవరిలో మరో సారి జగనన్ననే తెచ్చుకుందాం అనే నినాదంతో ఎన్నికలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు.

# ఏపీలో అనధికార పవర్ కట్స్

విజయవాడ, అక్టోబరు 18, ఆంధ్రప్రదేశ్ కు విద్యుత్ సమస్యలు అంతకంతకూ పెరుగుతున్నాయి. విద్యుత్ డిమాండ్‌కు తగ్గ అవసరాన్ని డిస్కంలు తీర్చలేకపోతున్నాయి. దీంతో అప్రకటిత కోతలను డిస్కంలు విధిస్తున్నాయి. లోడ్ రిలీఫ్ పేరుతో కోతలు విధించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కోతలు పట్టణ ప్రాంతాల్లో కంటే గ్రామీణ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయి. లోడ్ రిలీఫ్ పేరుతో విధిస్తున్న అప్రకటిత కోతలతో ప్రజలు గురువారం నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని చోట్ల సబ్ స్టేషన్ల ఎదుట ధర్నాలకు దిగుతున్నారు. రోజుకు సగటున 240 మిలియన్ యూనిట్లు డిమాండ్ ఉంటోంది. ఇది అత్యధికం. కానీ విద్యుత్ ఉత్పత్తి , కొనుగోళ్లు అన్నీ కలిపినా డిమాండ్ ను అందులో కొరత ఏర్పడుతోంది. ఆగస్టు నెలలో మొత్తం 6 రోజులు 5 మిలియన్ యూనిట్లు పైగా కోతలు విధించారు. సుమారు 70 మిలియన్ యూనిట్ల వరకు డిస్కంలు బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నాయి. బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం పీక్ అవర్‌లో యూనిట్ ధర రూ. 10ల చొప్పున ఉంది. అసాధారంగా నెలకొన్న అధిక ఉష్ణోగ్రతల వల్ల విద్యుత్ డిమాండ్‌ను తీర్చలేకపోతున్నామని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. వర్షాకాలంలో పవన విద్యుత్ ఉత్పత్తి సుమారు 40 ఎంయుల వరకు ఉంటుందని ప్రస్తుతం ఇది 10 ఎంయుల లోపే ఉంటోంది. వాతావరణం వేడిగా ఉంటున్నా.. పవన్ విద్యుత్ పెరగడం లేదు. ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని వీలైనంత మేర పగటి సమయంలోనే కోతలు విధిస్తున్నామని చెబుతున్నారు. మరో రెండు రోజుల వరకు కోతలు విధించే అవకాశం ఉందని వెల్లడించారు. ఆగస్టులో అధిక ఉష్ణోగ్రతలు ఎప్పుడూ లేనంతగా ఉన్నాయని, అందువల్లే కొంత కోతలు విధించాల్సి వస్తుందని చెబుతున్నారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో బొగ్గ నిల్వలు అడుగంటాయి. నిబంధనల ప్రకారం 15 రోజులకు సరిపడ బొగ్గ అంటే ఉండాలి. బొగ్గ కొరత ఉండటంతో ప్లాంట్లను పూర్తిస్థాయిలో నడపలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో జెన్‌కో ఆధ్వర్యంలో మూడు థర్మల్ ప్లాంట్లు నడుస్తున్నాయి. నెల్లూరులోని కృష్ణపట్నం ప్లాంట్ రోజుకు 19000 మెట్రిక్ టన్ను ల బొగ్గ అవసరం. అయితే కేవలం మూడు రోజులకు సరిపడా బొగ్గ మాత్రమే అందుబాటులో ఉంది. రాయలసీమ ప్లాం ట్‌లో రెండు రోజులకు సరిపడ మాత్రమే ఉంది. విటిపిఎస్ ప్లాంట్‌లో రెండున్నర రోజులకు సరిపడ మాత్రమే ఉంది. అందుకే విద్యుత్ ఉత్పత్తిని నియంత్రిస్తున్నారు. ఎన్నికల సీజన్ ముంచుకొస్తోంది. ఇలాంటి సమయంలో కోతలంటే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుంది. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు రాకుండా చేసేందుకు అన్ని రకాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీఎం జగన్ చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే గ్రిడ్ డిమాండ్ 18శాతం వరకూ పెరిగిందని... . గాలి లేనందున పవన విద్యుత్ గణనీయంగా తగ్గిందని అధికారులు చెబుతున్నారు. అయినా ప్రజలకు ఇబ్బందులు రానీయబోమని హామీ ఇస్తున్నారు

# చంద్రబాబు చుట్టూ బిగిస్తున్న ఉచ్చు



విజయవాడ, అక్టోబరు 18, అమరావతి అసైన్డ్ భూముల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పలు ఆధారాలను సేకరించిన సీఐడీ? ఏపీ హైకోర్టులో కొత్తగా రెండు పిటిషన్లను దాఖలు చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు చుట్టూ మరింత ఉచ్చు బిగిస్తోంది ఏపీ సీఐడీ. ఇప్పటికే పలు కేసుల్లో వరుసగా పీటీ వారెంట్లు దాఖలు చేస్తుండగా? ఇప్పుడు కొత్తగా అమరావతి అసైన్డ్ భూముల వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ కేసులో సరికొత్త ఆధారాలు లభించటంతో? సీఐడీ కీలక నిర్ణయం తీసుకుంది. అసైన్డ్ భూముల కేసులో కొత్త రెండు పిటిషన్లను దాఖలు చేయటం కీలక పరిణామంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం అసైన్డ్ భూములను భారీగా సేకరించింది. ఇందులో భారీగా అక్రమాలు జరిగాయంటూ?. వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి సీఐడీకి ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ ప్రారంభించింది సీఐడీ. ఈ కేసులో ప్రధానంగా? అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రిగా పని చేసిన నారాయమపై అభియోగాలు ఉన్నాయి. సీఐడీ విచారణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారించిన హైకోర్టు? మార్చి 19న హైకోర్టు స్టే విధించింది. మరోవైపు కేసును కొట్టేయాలంటూ చంద్రబాబుతో పాటు నారాయణ కూడా క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. క్వాష్ పిటిషన్‌పై ఇప్పటికే దాదాపు వాదనలు ముగిశాయి. అక్టోబర్ 16న తేదీన తీర్పు రాబోతుంది. తీర్పు వచ్చే క్రమంలో సీఐడీ తాజాగా కొత్తగా రెండు పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి సీఐడీకి మాజీ మంత్రి నారాయణ మరదలు పొంగూరు కృష్ణప్రియ కొన్ని ఆడియో, వీడియో ఆధారాలు అందజేశారని తెలుస్తోంది. ఇందులో నారాయణ, తదితరులు ఏ విధంగా భూములు కొనుగోలు చేశారు..? అనే విషయాలు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల మేరకు సమాచారం. అయితే సీఐడీ కొత్తగా పిటిషన్లు దాఖలు చేసిన నేపథ్యంలో? హైకోర్టు ఎలాంటి తీర్పు ఇవ్వబోతుందనేది ఉత్కంఠగా మారింది. స్కిల్ స్కామ్ కేసులో మరిన్ని పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. స్కిల్ డెవలప్మెంట్ కేసు సీబీఐకి ఇచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈడీ విచారణ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఉండవల్లి వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సిబిఐ దర్యాప్తునకు అభ్యంతరం లేదని అడ్వకేట్ జనరల్ చెప్పారు. ఈ నేపథ్యంలో? కేసును సీబీఐకి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు అర్థమవుతోంది. సీబీఐ దర్యాప్తు కోరుతూ నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానాలను ఏపీ సర్కార్ కోరే అవకాశం ఉంది.

## తిరుపతిలో కొనసాగుతున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తిరుపతి ,తిరుమలలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈరోజు ఉదయం 8 గంటలకు కల్పవృక్ష వాహనంపై శ్రీవారిని ఊరేగించారు. బుధవారం నాడు తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. శ్రీవారి సర్వదర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది. మంగళవారం శ్రీవారిని 72,123 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.01 కోట్లు ఆదాయం వచ్చినట్లుగా టిటిడి అధికారులు తెలిపారు....

# మార్గదర్శిపై ఫిర్యాదుల వెల్లువ

విజయవాడ, అక్టోబరు 18, మార్గదర్శిలో తన తండ్రి పేరిట ఉన్న షేర్లు తనకు బదిలీ చేయమంటే రామోజీరావు తుపాకీతో బెదిరించాలని యూరిరెడ్డి సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సీఐడీ కేసు నమోదు చేసింది. మార్గదర్శి చిట్ ఫండ్ ఛైర్మన్ రామోజీరావుపై ఏపీ సీఐడీకి మరో ఫిర్యాదు అందింది. మార్గదర్శిలో తనకు రావాల్సిన షేర్లు ఇవ్వకుండా తుపాకీతో బెదిరించారని మార్గదర్శిలో పెట్టుబడి పెట్టిన జి. జగన్నాథరెడ్డి కుమారుడు యూరిరెడ్డి సీఐడీకి ఫిర్యాదు చేశారు. తన తండ్రి షేర్లు కోసం అడిగితే బెదిరించి బలవంతంగా తమ వాటా రాయించుకున్నారని యూరిరెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. తన తండ్రి వాటా తమకు ఇవ్వకుండా రామోజీరావు మోసం చేశారని ఫిర్యాదులో ఆరోపించారు. గతంలో రామోజీరావును కలిసి షేర్లు ఇవ్వాలని అడిగితే తుపాకీతో బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. యూరిరెడ్డి ఫిర్యాదు మేరకు మార్గదర్శి ఛైర్మన్ రామోజీరావు, ఎండీ శైలజా కిరణ్, ఇతరులపై ఏపీ సీఐడీ ఐపీసీ సెక్షన్లు 420, 467, 120బి, ఆర్/లి 34 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసింది. తమ షేర్ హోల్డింగ్‌పై స్పష్టత రావడంతో ఇప్పుడు ఫిర్యాదు చేస్తున్నట్లు ఫిర్యాదుదారుడు యూరిరెడ్డి తెలిపారు. కృష్ణా జిల్లా జొన్నపాడుకు చెందిన తన తండ్రి గాదిరెడ్డి జగన్నాథరెడ్డి విదేశాల్లో ఉన్నత విద్య పూర్తి చేసుకుని దేశానికి తిరిగి వచ్చి దిల్లీ కేంద్రంగా నవభారత్ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీలను స్థాపించారని తెలిపారు. కృష్ణా జిల్లా పెదపారుపూడికి చెందిన చెరుకూరి రామోజీరావును కమ్యూనిస్ట్ నేత అయిన కొండపల్లి సీతారామయ్య ఉద్యోగం కోసం జీజే రెడ్డి వద్దకు పంపారన్నారు. దీంతో దిల్లీలోని తన కంపెనీలో జీజే రెడ్డి... రామోజీరావుకు టైపిస్ట్ కమ్ స్టెనో ఉద్యోగం ఇచ్చారన్నారు. రామోజీరావు తన నైపుణ్యంతో తన తండ్రికి దగ్గరయ్యారన్నారు. ఆ తర్వాత మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీ కోసం తన తండ్రి రూ. 5 వేలు పెట్టుబడి పెట్టారని తెలిపారు. దీంతో జీజే రెడ్డికి రామోజీరావు షేర్లు కేటాయించారన్నారు

# జనసేనలో వన్ మ్యాన్ షో



కాకినాడ, అక్టోబరు 18,జనసేన పార్టీలో నాదెండ్ల మనోహర్ వన్ మేన్ షో నడుస్తోందా? డమ్మీ కమిటీలను వేసి పార్టీని బలహీన పరిచే కుట్ర చేస్తున్నారా? జనసేన పార్టీని బలోపేతం కాకుండా ఉండేందుకు నాదెండ్ల కుట్రలు చేస్తున్నారా? జనసేనాని పవన్ కల్యాణ్... నాదెండ్ల మనోహర్ అనే బ్లాక్ హోల్ ని తన ప్రక్కన కూర్చో పెట్టుకున్నారా? ఈ నాదెండ్ల మనోహర్ అనే బ్లాక్ హోల్ పార్టీలో ఎవ్వరినీ ఎదగనీయడం లేదా? పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఇవ్వడం లేదా? అంటే అవుననే అంటున్నారు పార్టీ వీడిన నేతలు. నాదెండ్ల మనోహర్‌ను పార్టీవీడిన నేతలు టార్గెట్ చేయడం పట్ల రాజకీయంగా ఆసక్తికర చర్చ జరుగుతుంది. నాదెండ్ల మనోహర్‌ను కావాలనే టార్గెట్ చేశారా అనే చర్చ జరుగుతుంది. అందరికీ నాదెండ్ల మనోహర్ మాత్రమే ఎందుకు టార్గెట్ అయ్యారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒకవేళ నాదెండ్ల మనోహర్ పేరు చెప్పి ఎవరైనా ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నారా అనేది జనసేన పార్టీ ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు జనసేన పార్టీని వీడిన నేతలు సామాన్యులేమీ కాదు. గత ఎన్నికల్లో మంచి ఓట్లు సాధించిన వారు. అంతేకాదు జనసేన పార్టీని గడప గడపకు తీసుకెళ్లిన నేతలు. ఇలాంటి నేతలను పార్టీ కోల్పోవడం ఒక విధంగా మైనస్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే వీడిన వారంతా నాదెండ్ల మనోహర్‌ను టార్గెట్ చేయడం వెనుక లోగుట్టును కూడా అధినేత పవన్ కల్యాణ్ ఛేధించాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో వచ్చే ఎన్నికల నాటికి మరింత ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. పవన్ కల్యాణ్ తనకు అత్యంత ఇష్టమైన రాజకీయ నాయకుడిగా నాదెండ్ల మనోహర్‌ను ప్రకటించారు. పార్టీలో నాదెండ్ల మనోహర్ కంటే తనకు ఎక్కువ ఎవరూ కాదని ప్రకటించేశారు. నాదెండ్ల మనోహర్‌ను విమర్శిస్తే తనను విమర్శించినట్లేనని బహిరంగ ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. అంతలా నాదెండ్ల మనోహర్‌కు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రాధాన్యత ఇస్తారు. అయితే ఇటీవల కాలంలో జనసేన పార్టీ నుంచి పలువురు ఇతర పార్టీలలోకి జంప్ అయ్యారు. అయితే పార్టీ వీడిన ప్రతీ ఒక్కరూ చేస్తున్న ఆరోపణలు నాదెండ్ల మనోహర్‌పైనే. పవన్ కల్యాణ్ లక్ష్యాలకు విరుద్ధంగా నాదెండ్ల మనోహర్ వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కష్టపడిన వారికి గుర్తింపు ఇవ్వకుండా తొక్కేస్తున్నారంటూ నాదెండ్ల మనోహర్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. జనసేన పార్టీ నుంచి గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు సైతం వైసీపీకి అనుబంధంగా మారినప్పుడు నాదెండ్ల మనోహర్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలు చేశారు. అప్పటి నుంచి మె?దలైన విమర్శలు నేడు కేతంరెడ్డి వినోద్ రెడ్డి వరకు అంతా నాదెండ్లనే టార్గెట్ చేస్తున్నారు. ఈ విమర్శలు రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. టికెట్లు ఆశించే ఆశావాహులు తమ తమ ప్రయత్నాలు మె?దలు పెట్టేశారు. మరికొందరు అసంతృప్తులు గోడలు దూకుతున్నారు. ఇలా గోడలు దూకుతున్న వారి జాబితాలో జనసేన సభ్యులే అత్యధికంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీతో జనసేన పొత్తు ప్రకటించిన అనంతరం ముగ్గురు కీలక నేతలు జనసేనకు రాజీనామా చేశారు. పిఠాపురం మాజీ ఇన్‌చార్జి మాకినీడు శేషుకుమారి, రాజానగరం మాజీ ఇన్‌చార్జి మేడా గురుదత్త ప్రసాద్, నెల్లూరు జిల్లాకు చెందిన కీలక నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి సైతం పార్టీకి గుడ్ బై చెప్పేశారు. గతంలో కూడా జనసేన పార్టీని కీలక నేతలు వీడారు. అయితే వీడిన తర్వాత అందరూ చేస్తున్న ఆరోపణలు పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌పైనే. నాదెండ్ల మనోహర్ వ్యవహారశైలితోనే తాము పార్టీ వీడుతున్నట్లు ప్రకటనలు చేస్తున్నారు. జనసేన పార్టీ బలో పేతం కోసం తాను ఎంతో కృషి చేశానని అలాంటి తనను పక్కన పెట్టి నాదెండ్ల మనోహర్ మరో ఇన్‌చార్జిని నియమించారని శేషుకుమారి ఆరోపించారు.

# ఐదుగురు మంత్రులకు...రాం..రాం

విశాఖపట్టణం, అక్టోబరు 18,ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు సమీపిస్తున్నాయ్.. ప్రతిపక్ష పార్టీలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్న వైసీపీ అధినేత, సీఎం జగన్ రెడ్డి .. ఇప్పుడు సొంత పార్టీ నేతల్లో కొందరిని పక్కనపెట్టే యోచనలో ఉన్నారంట.. ప్రస్తుతం తన కేబినెట్‌లో ఉన్న ఐదుగురు మంత్రులకు టికెట్లు ఇచ్చే ఆలోచన ముఖ్యమంత్రి లేదట... వీరిలో కొందరు తమకు టికెట్లు వద్దని చెప్పగా.. మరికొందరు ఎంపీలుగా పోటీచేయడానికి రెడీ అవుతున్నారంటున్నారు ... ఇంతకీ ఆ మంత్రులు ఎవరు..? ఏయే జిల్లాలకు చెందిన వారు..? అధికార పార్టీ ఎందుకీ నిర్ణయం తీసుకుంది..? 'వై నాట్ 175'.. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో అన్ని అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ గెలుస్తోంది ... క్షేత్రస్థాయిలో వైసీపీకి సానుకూల సంకేతాలు చాలా బాగున్నాయి.. అందరూ నావాళ్లే.. ఒకవేళ ఈసారి టికెట్ రాకపోయినా వేరే పదవులు ఇస్తాను.. ఇందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు.. ఇవీ వైసీపీ అధినేత జగన్ పదే పదే చేస్తున్న ప్రకటనలు .... ఇటీవల కేబినెట్ భేటీలోనూ ఇవే మాటలు జగన్ నోటి నుంచి వచ్చాయి ... ఇప్పటికే కేబినెట్ భేటీలో కొందరు సిట్టింగులకు టికెట్లు ఇవ్వలేనని తేల్చిచెప్పేసిన జగన్.. తాజాగా మరో ఐదుగురు మంత్రులకు హ్యాండివ్వబోతున్నారని టాక్ నడుస్తోంది ...ఆ ఐదుగురిలో ఇద్దరు సీనియర్ మంత్రులంట.. ఆ ఇద్దరూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఓ వెలుగు వెలిగిన వారేనట ... మరో ముగ్గురు జూనియర్ మంత్రులు ఉన్నారట. అయితే ఈ ఐదుగురిలో ఒకరిద్దరు తమకు ఈసారి టికెట్లు అక్కర్లేదని కుటుంబ సభ్యులకు ఇవ్వాలని కోరగా.. మరికొందరేమో తాము పెద్దల సభ రాజ్యసభకు వెళ్తామని జగన్ ముందు తమ మనసులో మాటను బయటపెట్టారట. స్పాట్‌విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు సీనియర్ మంత్రులు ధర్మాన ప్రసాద్, బొత్స సత్యనారాయణ ఇద్దరూ తమకు ఈసారి ఎమ్మెల్యేలుగా పోటీచేస్తే ఆసక్తి లేదని చెప్పినట్లు తెలియవచ్చింది ... తన కుమారుడికి ఈసారి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి.. తనను రాజ్యసభకు పంపాలని జగన్‌ను కోరారట ధర్మాన ... ఇక బొత్స కూడా తన సతీమణి బొత్స ఝాన్సికి ఈసారి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని జగన్ కోరగా.. ఇంతవరకూ ముఖ్యమంత్రి నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదట. ఇక మిగిలిన ముగ్గురు జూనియర్ మంత్రుల్లో ఇద్దరు కోస్తా జిల్లాలకు చెందిన మహిళా మంత్రులు ఉన్నట్లు సమాచారం ... ఇంకొకరు రాయలసీమకు చెందిన రెండోసారి మంత్రి పదవి పొందిన ఒకరు ఉన్నారని తెలిసింది ... అలాగే మరో ఇద్దరికి టికెట్లు ఇవ్వలేనని జగన్ తేల్చిచెప్పేశారట... టికెట్లు ఇవ్వని నేతలకు మాత్రం ప్రాధాన్యతతో కూడిన పదవులు ఇస్తానని జగన్ మాటిచ్చారట... ఒకరిద్దరు ఎంపీలు సైతం ఎమ్మెల్యేలుగా పోటీచేయడానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. మరోవైపు సీనియర్ మంత్రులకే ఇలాంటి పరిస్థితి ఉంటే.. ఇక ఎమ్మెల్యేలు అయిన తమ పరిస్థితి ఏంటని వైసీపీ నేతల్లో వణుకు మొదలైందట. వైసీపీ అభ్యర్థుల పేర్లు అధికారికంగా ప్రకటించేసరికి ఇంకా జగన్ ఎన్నెన్ని పొలిట్రిక్స్ ప్లే చేస్తారో చూడాలి మరి.

# పారిశుధ్య కార్మికులు సమయ పాలన పాటించాలి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 18:- పారిశుధ్య కార్మికులు తమ విధులను సమయ పాలన తో నిర్వహించాలని . అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ అన్నారు. ప్రతి వార్డులో పారి శుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు పారిశుధ్య కార్మికులు దోహదపడుతున్నారని తెలిపారు . బుధవారం 17 వ వార్డు మరియు పలు ప్రాంతాలలో ఉదయం 5 గంటల నుంచే శానిటేషన్ పనులను పరిశీలించారు , సిబ్బందికి పలు సూచనలిచ్చారు. అసిస్టెంట్ కమిష నర్ వెంకటదాస్. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి , శానిటరీ సూపర్ వైజర్ లక్ష్మి నారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ రెడ్డి తెలవారకముందే సచివాలయ శానిటేషన్ సిబ్బంది సమన్వయంతో రోడ్లు, కాల్వలను శుభ్రం చేయిస్తూ పారిశుధ్య కార్మికుల హజరు పట్టీని తనిఖీలు చేస్తు వారికి తగు సూచనలు ఇస్తున్నారు .

# పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 18:-. ఏ ఐ టి యు సి ఆటో వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర పిలుపుమేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నంద్యాల జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఏఐటీయూసీ నాయకులు శీను జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు అన్వర్ . డోన్ నియోజకవర్గ ఆటో యూనియన్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్. ఉపాధ్యక్షులు సోమయ్య. శ్రీనివాసులు కార్యదర్శి షాకీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం లో ఉన్న డిఆర్ఓ పుల్లయ్య గారికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు పెన్షన్తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. ఈ చలానా జీవో నెంబర్ 21 31 రద్దు చేయాలని. ఆటో డ్రైవర్ల అందరికీవాన మిత్రపథకంఅందజేయాలని కోరారు .

## శ్రీ ఆంజనేయ కోదండరామస్వామి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 18:- నంద్యాల బైటిపేట శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థానం యొక్క నూతన పాలక మండలి. ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహించారు . నంద్యాల దేవాలయ శాఖ అధికారి శశి కుమార్ ధర్మకర్తల మండలి వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు . ధర్మకర్తల మండలి సభ్యులుగా . చెన్నా వెంకటేశ్వర్లు . శ్రీమతి కాలింగి లక్ష్మి . శ్రీ చిన్న మాతాంగి జమ్మిశ్వరి శ్రీ ఎం జయసుబ్బుడు మరియు కోఆప్షన్ నెంబర్ గా దేవస్థానం ప్రధాన అర్చకుడు జీవీ సుబ్బయ్య శర్మ ప్రమాణ స్వీకారం చేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పున్నా శేషయ్య . గౌరీనాథ్. పబ్బు తులసి కృష్ణ . చౌడేశ్వరి టెంపుల్ చైర్మన్ చె న్న శ్రీనివాసులు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రామాంజనేయ శర్మ. దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు దక్షిణ మధ్యరైల్వే ప్రత్యేక రైళ్లు

హదరాబాద్, అక్టోబర్ 18 దసరాకు ప్రయాణికుల సౌకర్యార్థం ఏడు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఈ రైళ్లు తెలుగురాష్ట్రాల ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. 19వ తేదీ: నర్సాపూర్-సికింద్రా బాద్ రైలు (నంబరు 07270) సాయంత్రం 6 గంటలకు, సికింద్రా బాద్-తిరుపతి ప్రత్యేక రైలు (07041) 19న సాయంత్రం 8 గంటలకు బయల్దేరుతాయి. 20వ తేదీ: తిరుపతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు (07042) రాత్రి 7.50 గంటలకు, సికింద్రాబాద్-కాకినాడ రైలు (07271) రాత్రి 9 గంటలకు బయల్దేరుతాయి. 21వ తేదీ: కాకినాడ-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు (07272) రాత్రి 8.10 గంటలకు బయల్దేరుతుంది.

# సరికొత్త కళను పంచేందుకు తరలి వచ్చిన గౌరీ సిల్క్స్-: సినీనటి అనసూయ





కర్నూలు: అక్టోబర్18 విభారే న్యూస్మగువల హుందాతనంతో పాటు సరికొత్త కళను పంచేం దుకు గౌరీ సిల్క్స్ కర్నూలు తరలివచ్చిందని సినీనటి అనసూయ పేర్కొన్నారు. బుధ వారం స్థానిక గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గౌరీ సిల్క్స్ వస్త్ర షోరూమ్ ను తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి టీజీ భరత్, గౌరీ సిల్క్ యజమాని కార్తీక్ కుటుంబ సభ్యులతో కలిసిఅనసూయ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "పట్టుతో పడనీ ఏడడుగులని.." అన్న సరికొత్త నినాదంతో వస్త్ర ప్రపంచాన్ని జిల్లా ప్రజలకి అందుబా టులోకి తీసుకురావడం హర్షించదగ్గ విషయన్నారు. నవరాత్రి, దసరా వేడుకలను మా పట్టుతో పరమ లింపుతో సరికొత్త జీవితం ఆరంభించాలని కోరారు. అనంతరం కార్తీక్ మాట్లాడుతూ కర్నూలు నగరానికి తలమానిక మైన కొండారెడ్డి బురుజు ఎంత ప్రత్యేకత ఉందో..మాగౌరీ సిల్క్కు కూడా అంతే స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించడానికి తమ వంతు కృషి చేస్తా మన్నారు. ప్రారంభోత్సవ శుభ సందర్భంగా21 శాతం తగ్గింపు ధరలు. అందరికీ అందుబాటు ధరలు కల్పిం చడం జరిగింద న్నారు. గతంలో ఆకృతికి మహిళలు ఏ విధంగా ఆదరిస్తున్నారో.. అంతే స్థాయి లో గౌరీ సిల్క్కు కల్పించాలని కార్తీక్ వినియోగదారులను కోరారు.

# జగనన్న ఆరోగ్య సురక్షలో ఇంటి వద్దకే వైద్య సేవలు

**ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి**

విభారెన్యూస్ నంద్యాలమా ప్రతినిధి అక్టోబర్ 18:-జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇళ్ల వద్దకే వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వెల్లడించారు.. నంద్యాల మండలంలోని కొత్తపల్లె గ్రామంలో సచివా లయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని , వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరినీ తమ వారిగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిప్రజలకుఆరోగ్యభద్రత కల్పించేందుకు ప్రణాళికాయుతంగా పనిచేస్తున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్ ఎంపీడీవో సుగుణ శ్రీ, మున్సిపల్



వైస్ చైర్మన్ పాంశావళి. తాహాసిల్దార్ శ్రీనివాసులు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ యుగందర్ రెడ్డి , ఎంపిటిసి బొజ్జ హరినాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తాడి శివారెడ్డి,గ్రామ వైసిపి నాయకులు బాల వెంకటరెడ్డి, సూర్య చంద్రారెడ్డి, శేఖర్ రెడ్డి , వైసిపి నాయకులు వైద్య అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు

# వలసలు నివారణకు చర్యలు తీసుకోవాలి - ఏఐవైఎఫ్



కోసిగి,అక్టోబర్ 18 (విభారె న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పశ్చిమ ప్రాంతమైన ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సీఎం హోదాలో మొట్ట మొదటిసారిగా రావడాన్ని ఏఐవైఎఫ్ గా స్వాగతిస్తున్నామని తాలూకా ప్రధాన కార్యదర్శి ఎం.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో కరువు రక్కసి కాపురం చేస్తుందని వారు అన్నారు. కరువుతో కూలీలు, కౌలు రైతులు బతుకుతెరువు కోసం వలస బాట పట్టారని, దీనితో గ్రామాలన్నీ నిర్మానుషంగా మారాయని వారు అన్నారు. కర్నూలు జిల్లా విభజన జరిగిన తర్వాత రాష్ట్రంలోనే అత్యంత కరువు జిల్లాగా పేరుగాంచిందని జిల్లాలో పశ్చిమ ప్రాంతమైన ముఖ్యంగా మంత్రాలయం నియోజకవర్గం కరువు కాటకాలకు నిలయంగామారింది అని వారు తెలిపారు. ఈ ఏడాది ఎప్పుడు లేని విధంగా వర్షపాతం తక్కువ ఉండడం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీనికి తోడు నకిలీ విత్తనాలు రైతులను నట్టేట ముంచాయని, పెట్టుబడులు సైతం రాక రైతులు అప్పుల పాలై బ్రతకడమే కష్టంగా మారిందని, రైతులు చేసేదేమీ లేక వలస బాట పట్టారని వారు అన్నారు. వలసలపై చాలాసార్లు వార్తాపత్రికలలో ప్రచురించిన అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వలసలు మాత్రం ఆగడం లేదని గనుక స్థానిక ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సీఎం దృష్టికి తీసుకొని వెళ్లి ఈ ప్రాంతంలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో పెండింగ్లో ఉన్నటువంటి సాగునీటి ప్రాజెక్టు ఆర్డీఎస్ కుడి కాలువ పనులు పూర్తిచేస్తే 40 వేల ఎకరాలకు సాగునీరు దొరుకుతుందని వారు తెలిపారు. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఏ ఒక్క ప్రాజెక్టు నిర్మాణం ముందుకు సాగలేదని, దీని వల్ల పశ్చిమప్రాంతం మరింత వెనుకబాటుకి గురవుతున్నదని వారు అన్నారు. ప్రజలకు పనులు లేక సుదూర ప్రాంతాలకు వలస పోయి దుర్భర జీవితం గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో ఉన్న పేదరికమంతా ఇక్కడే కనపడుతున్నదని వారు తెలిపారు. కావున తక్షణమే ఈ ప్రాజెక్టు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని పశ్చిమ ప్రాంతంలో ఉన్న కరువును రూపుమాపి ఈప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని వారు డిమాండ్ చేశారు. కరువు ఇంత తీవ్రంగా ఉంటే ప్రజల ఓట్లతో గద్దెనెక్కి ఎన్నికల సమయంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని, ఉద్ధరిస్తామని చెప్పిన ఎమ్మెల్యేలు, ఎం.పీ, మంత్రులు కనీసం పంటలు పరిశీలన చేయకపోవడం, రైతులకు భరోసా కల్పింకపోవడం, చాలా బాధాకరం అని వారు అన్నారు. ప్రజలపై నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా స్పందించి వలసలు నివారించాలని, ఎమ్మిగనూరులో జరుగు సభలో సీఎం మాట్లాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు కొల్మెన్ పేట వీరెష్, పృధ్వీ, చిన్న తదితరులు పాల్గొన్నారు

### ముఖ్యమంత్రి కర్నూలు జిల్లా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు విడుదల కొరకు ప్రకటన చేయాలి,

**కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి.**

**సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్.**

×గోనెగండ్ల అక్టోబర్ 18 విభారె న్యూస్ ప్రతినిధి :-× కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ముఖ్యమంత్రి గారు ,ఎమ్మిగనూరు పర్యటనకు వస్తున్న సందర్భంగా నిధులు విడుదల చేస్తూ ప్రకటన చేయాలని, కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తాను, కర్నూలు జిల్లా ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తానని, చెప్పి నాలుగున్నర సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా నేటికీ ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని ఎమ్మిగనూరు పర్యటనలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తూ ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరులో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ ప్రకారం ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో వర్ష భావ పరిస్థితి వల్ల రైతులు వేసిన పంటలనే దెబ్బతిన్నాయని ఏ మండలంలో కూడా ఒక్క ఏకరా కుడా సరియైన పంటలు రాకా,రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఒక ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరాహారం ప్రకటిస్తూ ప్రకటన చేయాలని, కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు

## రెండు నెలలుగా తిరుగుతున్న బర్త్ సర్టిఫికెట్ ఇవ్వని పెద్దకడబూరు హాస్పిటల్ సిబ్బంది



పెద్దకడబూరు అక్టోబరు 18 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం ఎఐవైయఫ్ తాలుక అధ్యక్షులు జాఫర్ పటేల్ మాట్లాడుతూ పెద్దకడబూరు మండల పరిధిలో హాస్పటల్లో పనిచేస్తూ ఉన్న స్టాప్ నర్సులు స్వప్న రేణుక మేడం వాళ్లు రెండు నెలలు కావస్తున్నా హాస్పిటల్ చుట్టూ తిరిగినా కానీ రేపు రా ఎల్లుండి రా వారం తర్వాత రా అని సాయిధ జహిదబి ని తిప్పించి పంపిస్తున్నారు ఈ విషయంపై ఎఐవైయప్ జాఫర్ పటేల్ పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది మండల వైద్యాధికారి శాంతి జ్యోతి మేడం గారు వెంటనే స్పందించి స్వప్న రేణుక మేడం వాళ్లపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం డాక్టర్ రవి కుమార్ కి ఇవ్వడం జరిగింది

# శ్రీ శ్రీ కాళికాదేవికి జలాభిషేకము

పెద్దకడబూరు అక్టోబరు 18 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలో శ్రీ శ్రీ మహాలక్ష్మి దేవిగా పూజలందుకున్న పెద్ద కడబూరుకాళికాదేవిఆశ్వయుజ శుద్ధ చవితి బుధవారం రోజు శ్రీమతి పుష్ప. గురు రాజా ఆచారి దంపతులు శ్రీ శ్రీ కాళికాదేవికి జలాభిషేకము పంచామృతాభిషేకము వస్త్రాభరణం పూల లంకరణ కుంకుమార్చన గావించి ధూప దీప నైవేద్యములతో శ్రీ లక్ష్మీదేవిగా కాళికామాతను పూజించడం జరిగినదిపూజా కార్యక్రమం మనకు గ్రామ పెద్దలు భక్తాదులు కాళికాదేవి ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించడమైనది



# వైభవంగా జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాలు

**శ్రీ లలితాదేవి అలంకారంలో శ్రీ కాళికామాత అమ్మవారు**

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 18 విభారె న్యూస్ : ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప పారిశ్రామిక నగర్ లో వెలిసిన శ్రీ కాళికామాత ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా నాలుగవ రోజు అయిన బుధవారం శ్రీ కాళికామాత అమ్మవారిని శ్రీ లలితాదేవి అలంకారం చేసి పూజలు నిర్వహించారు. శ్రీ లలితాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తుల దర్శనార్థం కొలువు మండపంలో ఉంచారు. శ్రీ లలితాదేవి అలంకారంలో ఉన్న కాళికామాత అమ్మవారికి ఉదయం రాగిమాకుల సుబ్బరామాచారి దంపతులు, సాయంత్రం కత్తెర గండ్ల చంద్రశేఖర ఆచార్యులు దంపతులు ఉభయ దారులుగా వ్యవహరించి పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ చక్రానికి కుంకుమార్చనలు చేశారు. శ్రీ కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షులు శిల్పి దురుగడ్డ



పూజల నిర్వహిస్తున్న ఉబయదారులు

రవీంద్రాచార్యులు ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కాళికామాత అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళికామాత ఆలయ కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు. అమ్మవారి శాలలో.....శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా నాలుగవ రోజు అయిన బుధవారం శ్రీ వాసవి ను శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించి భక్తుల దర్శనార్థం కొలువు మండపంలో ఉంచారు. శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి ఉదయం టంగుటూరి వెంకటరామయ్య దంపతులు, సాయంత్రం గోపనపల్లి చక్రపాణి దంపతులు ఉభయ దారులు వ్యవహరించి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అర్చకులు శ్రీ లలితా సహస్రనామ రక్షోజ్ఞ ఆయుష్య హోమం నిర్వహించారు. రాత్రి నిర్వహించిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు చూపరులను అలరించాయి. అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొని శ్రీ వాసవి మాత అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**